# BVRIT HYDERABAD College of Engineering for Women

## Road Safety Event on 28.12.2017

### రోడ్డు భద్రతపై అవగాహన అందరికి అవసరం: మేడ్చల్ డీటీవో పుప్పాల శ్రీనివాస్



**రోడ్డు భద్రతపై ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా రవాణా అధికారిని**

**హైదరాబాద్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** రోడ్డు భద్రతపై ప్రతిఒక్కరికి అవగాహన అవసరమని మేడ్చల్‌జిల్లా డీటీవో పుప్పాల శ్రీనివాస్ అన్నారు. గురువారం బాచుపల్లిలోని బీవీఆర్‌ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆపరేషన్ రాస్తా అనే అంశంపై ఆయన మాట్లాడుతూ రోడ్డుపైన ప్రయాణించేటప్పుడు వాహానం నడుపుచున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివిధ వీడియో క్లిప్పింగుల సహాయంతో వివరించారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను మరియు నిర్మూలన పద్దతులను ఆయన ఈసందర్భంగా వివరించారు. రోడ్డు భద్రతపై అందరు తగు జాగ్రత్తలు వహిస్తూ, ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల డాక్టర్ కేవీఎస్ సునీత, అడ్మినిస్ట్రేటర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త
Fri, 29 December 2017
epaper.vaartha.com//c/25032091

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

బాచుపల్లి,మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా రవాణా అధికారి పుప్పాల శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక బీవీఆర్‌ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు రోడ్డు భద్రత విషయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పుప్పాల శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు



భద్రతపై ప్రాముఖ్యత గురించి వివరించారు. అదే విధంగా ఆపరేషన్ రాస్తా అనే



అంశపై ఆయన పలు విషయాలను విశదీకరించారు. వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వీడియో క్లిప్పింగ్‌ల సహాయంతో వివరించారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను, నిర్మూలన పద్ధతులను సవివరింగా వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి సునీత జిల్లా రవాణా అధికారిని సన్మానించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్, అడ్మినిస్ట్రేటర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.